# అగ్రి ఎంప్లాయీస్ యూనియన్‌కు
# తుమ్మల ప్రశంసలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

చిరుద్యోగుల పాలిట ఆశాదీపంలా ముందడుగు వేస్తూ అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ద్వారా జిల్లాలోని పలు బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆదర్శ వంతమైన లక్ష్యంతో అందరి మన్ననలు అందుకుంటున్న అగ్రిఎంప్లాయీస్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశంసలు కురిపించారు. సోమవారం ఖమ్మంలో అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుజ్జ అనిల్ సారథ్యంలో పలువురు అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు గుజ్జ అనిల్ మంత్రి తుమ్మలతో మాట్లాడుతూ.. తమ సంస్థలో సభ్యులుగా ఉన్న వారు ఏ రకమైన ఆపదలో ఉన్నా ఆదుకోవడమే తమ యూనియన్ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే తమ సంస్థ సభ్యులుగా ఉండి చనిపోయిన, ప్రమాదాల్లో గాయపడిన పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాల్లో సంతోషం నింపామని అన్నారు. రాబోవు రోజుల్లో మరింత మందిని ఆదుకునేందుకు తాము కృషిచేస్తామని మంత్రి తుమ్మలతో అన్నారు. ఆదపలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఏర్పడిన తమ సంస్థ కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ సేవలు అభినందించ దగినవని అన్నారు. సమాజంలో ఎదుటి వారిని ఆదుకోవడంలో మీరు చేస్తున్న కృషి రాబోవు రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు ఇవ్వాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మంత్రి తుమ్మలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్య రామ మందిర ప్రతిష్టాపన రోజు జరిగిన ఈ కార్యక్రమంలో అగ్రిఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు అక్కినేని హరికృష్ణ, పోటు శ్రీధర్, మిరియాల సంపత్, ధరావత్ సుధాకర్, డివిఎస్ శర్మ, వెంకటేశ్వర్లు నీరుమళ్ల ఉపేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రారంభించిన
# తహసిల్దార్

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డ్ లో సాయిబాబా గుడి పక్కన రోడ్లో కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు మరియు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మధిర తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 3 వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 15 వార్డు కౌన్సిలర్ కోన దని కుమార్, నల్లబోతుల శ్రీనివాస రావు వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడెల్లి వైకుంఠం సేవలు
# మరువలేనివి

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

గూడెల్లి వైకుంఠం సేవలు మరువలేనివని మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు అన్నారు బుధవారం మధిరలో జరిగిన గూడెల్లి వైకుంఠం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు గూడెల్లి నాగరాజుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనా ధని కుమార్ దారా బాలరాజు, షేక్ జహంగీర్, యన్నం కోటేశ్వరావు, ఎర్రగుంట రమేష్, గుండె మెడ బాలాజీ, సిద్ధంశెట్టి సందీప్, బిట్రా ఉద్దండయ్య, కోట దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.